ధరణి తీసేస్తే కష్టాల పాలవుతం..

ధరణి వచ్చినప్పటి నుంచి అక్రమ భూతాల మార్పిడికి అవకాశం లేదు. రిజిస్ట్రేషన్‌కు కష్టాలు లేవు. రైతు ప్రతి ఏడాది భూమి వివరాలు చెక్ చేసుకోనిక్కె ఆఫీసుకు వెళ్లే పనిలేదు. రైతు భూమికి బ్యాంకు లాకర్ లాంటిది ధరణి పోర్టల్. రైతుకు తెల్సుకుండా ఎవ్వడు కూడా గంట భూమి రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. రైతుకు భూమిపై అంతటి భరోసానిచ్చిన అద్భుతమైన ఆలోచన ధరణి. గతంలో ఇది లేక రైతుల భూములు అవకతవకలై శానామంది అన్యాయానికి గురయ్యారు. మనస్తాపంతో పురుగులమందు తాగి చనిపోయిన ఘటనలు కూడ ఉన్నయ్. కాంగ్రెస్ హయాంలో చేసిన దొంగ ఖాతాల మార్పిడివి కోర్టులలో ఇప్పటికీ తేల్తలేవు. అటువంటి అక్రమాలకు కళ్లెమేసింది ధరణి. అటువంటి దాన్ని కాంగ్రెస్ ఎత్తేస్తాననడం చాలా దుర్మార్గం. ఇంత మంచి పోర్టలుపై అభాండాలు వేయడం చాలా బాధాకరం. ఎందుకంటే కాంగ్రెస్ అంటే కబ్జాలకు కేరాఫ్ అడ్రస్. అందులో రేవంత్‌రెడ్డి పిట్ట కాబట్టి ధరణి ఉంటే అక్రమాలకు తావులేదు. వారికి సరిపోదు కనుకే ధరణిని ఎత్తేస్తమంటున్నరు. కాబట్టి ప్రజలు కాంగ్రెస్‌ను అసలు నమ్మొద్దు. ధరణి లేకుంటే వద్దు అమ్మలేం, రైతుబంధు తీసుకోలేం, భూ వివరాలు మనకు తెల్యకుండనే మారుతయ్, బ్యాంకు లోన్ తీసుకోలేం. ధరణిని ఎత్తేసి కష్టాల పాల్జేసే కాంగ్రెస్ వద్దు ధరణితో మనకు భూమిపై భరోసానిచ్చే బీఆర్ఎస్ వైపే ఉందాం.

-జనార్దన్‌రెడ్డి, రైతు,
ర్యాంపాడు, ధరూర్ మండలం

పైసలిచ్చి వాళ్ల సుట్టు తిరగాలె..

ధరణి రాక ముందు రెవెన్యూ కార్యాలయంల అధికారుల కంటే దళారులు, పైరవీకారులే ఎక్కువుండేటోళ్లు. తాసీల్దార్‌ను కలవనిక్కె శానమందిని దాటుకుని వెళ్లాల్సి వచ్చేది. ఒకవేళ తాసీల్దార్‌ని కలిసినా పైరవీకారులకే పనులు అప్పజెప్పేవారు. మళ్లీ దళారుల నుంచే పనులు జరిగేవి. అందరికీ లంచాలు ముట్టిన తర్వాతనే పనులయ్యేవి. అది కూడా నెలలు తరబడి తిరిగితేనే అయ్యెవి. పహాణీ కావాల్నా, భూమి సమస్య తీరాలన్నా దళారుల తోనే అయ్యేది. వాళ్లు అడిగిన కాడికి ఇయ్యాల్సిందే. గిప్పుడు తెలంగాణ ప్రభుత్వం ధరణి తెచ్చినంక వారి ఆటలు బంద్జైనయ్. ఆన్‌లైన్‌ల రైతులకు కావాల్సిన భూముల సర్టిఫికెట్లు అందుబాట్లు కొచ్చినయ్. ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తది. కాంగ్రెస్‌కు కూడా అదే ఆలోచన ఉన్నట్లు కన్పిస్తుం ది. ఇట్లయితే మళ్లీ ఇబ్బందులు పడుడే అయితది. దళారుల రాజ్యం కావాల్నో.. ధరణి కావాల్నో రైతులే మళ్లొక్కసారి నిర్ణయించుకోవాలి. ఇప్పుడు తాసీల్దార్ కార్యాలయానికి పోతే నాకు శాన నవ్వొస్తుంది. అప్పుడు ఎంట్లుండే ఇప్పు డేట్లుంది అని. దళారులు యాడికి పోయిండ్రబ్బా అని నవ్వుకుంటా.

- నారాయణగౌడ్, రైతు,
గువ్వలబన్నె, కేటీదొడ్డి మండలం

దళారుల హవా బాగా నడుస్తది..

ధరణి వచ్చినంక దళారులు లేకుండా సమస్యలు పరిష్కారమైతున్నయ్. గతంల ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతుంటిమి. అప్పట్ల దళారుల హవా బాగా నడిసేది. వారు చెప్పిందే సారోల్లు చేసేటోళ్లు. ధరణి వచ్చినంక రైతులు నేరుగా అధికారులను కల్సి పనులు చేస్కుంటున్నరు. మా అన్న చనిపోతే భూమి రిజిస్ట్రేషన్ చేసుకునేటప్పుడు బాగా ఇబ్బంది పడిన. మా దాయాదులు రిజిస్ట్రేషన్ ఆపనిక్కె మస్తు టైం చేసిండ్రు. ధరణి ఉన్నందుకు కలెక్టర్ సంపాలతో నేను రిజిస్ట్రేషన్ చేసుకున్న. ఏండ్ల తరబడి చూసిన సమస్య ధరణి వచ్చినకం కలెక్టర్ సంపాలతో చక్కబెట్టుకున్న. రైతులకు భూ సమస్యలు రావొద్దంటే ధరణి ఉండాల్సిందే. ఏ ప్రభుత్వం వచ్చినా ఇది కొనసాగాలి. గతంలో మనమంటే గిట్టనోళ్లు రెవెన్యూ ఆఫీస్‌ల ఓ దరఖాస్తు పెడితే రిజిస్ట్రేషన్ కాకుండా ఆపెటోళ్లు. ఎంతో ఆలోచించి, అందరి మంచికోరి సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చాలా మంచిది. దీన్ని మేమంతా స్వాగతిస్తున్నం. కాంగ్రెసోళ్లు అధికారంలోకి రానిక్కె ఏవో వంకలు పెట్టాలని ధరణిపై నిందలు వేస్తున్నరు. ఏది ఏమైనా ధరణి మాత్రం కొనసాగించాల్సిందే.

- సందీప్‌కుమార్‌రెడ్డి, ధర్మవరం, ఇటిక్యాల మండలం

ఆఫీస్‌ల అందరికీ మాముళ్లియ్యాలె..

తెలంగాణ వచ్చినకం కేసీఆర్ ప్రభుత్వం తీస్కచ్చిన ధరణి రైతులకు భూములపై ధైర్యమిచ్చింది. గతంల ఏజన్సీ వ్యవస్థ వల్ల భూ రికార్డులు మార్పులు చేర్పులు చేసుకోవాలంటే మస్తు ఇబ్బందులు పడెటోళ్లం. రిజిస్ట్రేష న్ సమయంల రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఆఫీసులల్ల ప్రతి ఫైల్‌కు అంతో ఇంతో ముట్టజెప్పకుంటే పని కాకుండె. రిజిస్ట్రేషన్ చేసుకునేటపుడు దాక్యుమెంట్ రైటర్లకు, ఆఫీస్‌ల మామూళ్లు ఇయ్యాల్సిందే. ధరణి వచ్చినంక స్లాట్ బుక్ చేసుకుని నేరుగా తాసీల్దార్ కాడికి పోయి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నం. ఇప్పుడు ఎవరికి రూపాయి ఇయ్యాల్సిన పనిలేదు. రిజిస్టర్ తర్వాత పాస్‌బుక్ కావాలంటే అధికారులు చుక్కలు చూపించెటోళ్లు. ఆరు నెలలు, ఏడాదైనా కొత్త బుక్ రాకుండె. ఇప్పుడట్ట లేదు. ఇదివరకే బుక్ ఉంటే వెంటనే ఎంట్రీ చేసి ఇస్తున్నరు. కొత్తదైతే 15 రోజుల్ల నేరుగా ఇంటికొస్తుంది. ఎవరి రెకమెండ్ అవసరం లేదు. అడుక్కోవల్సిన పని లేదు. లంచం ఇయ్యాల్సిన పని కూడా లేదు. రైతు వేలుముద్ర లేకుండా సైట్ ఓపెన్ కాదు. తాసీల్దార్, కలెక్టర్ కూడా యజమానా అనుమతి లేకుండా భూమికి సంబంధించి మార్పులు చేయలేరు. పూర్తి హక్కులు రైతులకొచ్చినయ్. మన ప్రాపర్టీ మన చేతివేళ్లలోనే పదిలంగా ఉంది. కాంగ్రెసోళ్లు ధరణిపై అవగాహణ లేక ఏవేవో మాట్లాడుతున్నరు. ధరణిని బంగాళఖాతంలో కలుపుతమంటున్నరు. ముందు ఆ పార్టీనే బంగాళఖాతంలో కల్పుదం. ధరణితోనే భూ రికార్డులు పదిలం. ఎవరు ఏమన్నా ధరణి మంచిగుంది.

-ఎద్దుల శ్రీనివాసరెడ్డి, ఊట్కూరు, అలంపూర్ మండలం

పోర్టల్ పోతే పట్వారీలే..

- ధరణి తొలగిస్తే మళ్లీ పటేళ్ల వ్యవస్థకు బీజం
- రైతులను ఆగం చేసేలా కాంగ్రెస్ ప్రకటనలు
- ఆ పార్టీని నమ్మితే నట్టేట మునుగుడు ఖాయం
- రేవంత్ వ్యాఖ్యలపై కన్నెర్ర చేస్తున్న కర్షకులు
- ధరణే బాగుందంటున్న ఉమ్మడి జిల్లావాసులు

భూములన్నీ రెవెన్యూ అధికారుల చేతుల్లోకి..

ధరణి పోర్టల్‌తో రైతు ల భూముల కు భద్రత వచ్చింది. గతంలో భూము లు రెవిన్యూ అధికారు ల చేతిలో ఉండేవి. వారు ప హాణీలో ఏమి రాస్తే అదే నిజ మయ్యేది. తెలంగాణ వచ్చా క ధరణి తో అర్హగం ట లోనే రిజిస్ట్రేషన్ అయితుంది. గతంలో భూములు రిజి స్ట్రేష న్ కోసం గద్వాల రిజిస్ట్రేష న్ ఆఫీసు చుట్టూ తిరగాల్సి వ చ్చేది. ప్రసుత్తం అలా లేదు. బొటనేలు పెడితేనే భూము ల వివరాలు తెలుస్తున్నా యి.కాంగ్రెసోళ్లు వస్తే ధ ర ణిని సముద్రంలో పారేస్తా మంట్నురు. ధరణితో శానా మేలుజరిగింది.ఇది ఉండాల్సిందే.

-రంగస్వామి, జమ్మిచేడు, గద్వాల మండలం

ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



కరెంటు 'షాక్' ఈస్థాం

- రేవంత్‌రెడ్డి.. నువ్వొద్దు.. నీ కరెంట్ వద్దంటున్న ఉమ్మడి జిల్లా రైతులు
- హస్తానికి ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..
- ఎవుసం చేసేటోళ్లకైతే కరెంట్ గురించి తెలుస్తది
- 3 గంటల సరఫరా ఏ మూలకూ సరిపోదు
- 10 హెచ్‌పీ మోటర్లతో ఆర్థికభారం తప్పదు

మూడుగంటలు ఏ మూలకు పారబెట్టుకోవాల?

కాంగ్రెసోళ్లు రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు మూడు గంటలు సాలంటున్నరు. వాళ్లు వ్యవసాయం చేస్తే తెలుస్తది. మూడుగంట ల కరెంట్‌తో ఏ మూలకు నీరు పారబెట్టుకోవాలి. వారికి అసలు బుద్ధుండి మాట్లాడుతున్నారా. వాళ్లిచ్చే మూడుగంటల కరెంటుతో ఎకరం కూడా తడవదు. అప్పుడు పొలాన్ని ఎండబెట్టుకోవాల్సి వస్తుంది. రైతులకు సీఎం కేసీఆర్ 24గంటల కరెంట్ ఇస్తుండే వారికి కడుపుమంట ఉన్నట్లుంది. వారు ఇవ్వ రు.. ఇస్తే చూస్తు ఊర్కోలేరు. రైతులు బాగుపడడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేనట్లుంది. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోట ర్ పెట్టుకునే పరిస్థితి ఇప్పుడు లేదు. ఆ మోటరు కొనుగోలు చేయాలంటే రూ.50వేలకు పైగా ఖర్చవుతుంది. మోటర్‌తోపాటు సామాన్లకు మరింత అయితది. ఇంత ఖర్చు పెట్టి 10హెచ్‌పీ మోటర్ కొనగలరా? వాళ్లకు సాగు తెలిస్తే ఎన్ని హెచ్‌పీ మోటర్లు వాడితే బాగుంటదో తెలుస్తది. ఎంత కరెంటిస్తే ఎంత పొలం తడుస్తదో తెలుస్తది. నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఈ ఎన్నికల్లో వారిని రైతులు బొందవెడ్తరు. ఇప్పటికే పక్క రాష్ట్రంలో మూడుగంటల కరెంటియ్యలేకపోతే రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నరు. ఇక్కడ కూడా అదే పరిస్థితి తీసుకరావాలని వాళ్లు చూస్తున్నరు. వాళ్లకు చేతగానప్పుడు సైలెంట్‌గా కూసోవాలి కాని ఫ్రీగా 24గంటల కరెంటిస్తున్న ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు.–

బంగి కృష్ణ, రైతు, జమ్మిచేడు, గద్వాల మండలం

బోర్లకాడ కాపలా కాయాల్సిందే..

కాంగ్రెసోళ్లే మాయమాటలు నమ్మితే ఆనాటి కరెంట్ కష్టాలను కొనితెచ్చుకున్నట్టే. వాళ్ల పాలనలో రెండెకరాల భూమి సాగు చేయనిక్కె నానా కష్టాలు పడ్డం. తెలంగాణ వచ్చినంక 24గంటల కరెంటుతో పదేకరాలకు పైగా సాగు చేస్తున్న. అప్పటి కరెంట్ గుర్తు చేసుకుంటే నిద్ర కూడా పట్టదు. ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెల్వక సేన్సు, బోర్ల కాడ కాపలా కాసెటోళ్లం. నీళ్లు అందక పంటలు ఎండుకుండె. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ పాలనలో సంతోషంగా బతుకుతున్నం. కేసీఆర్ పాలనే రైతులకు సుభిక్షం. మా ఓటు కారు గుర్తుకే.

-మహేశ్వర్‌రెడ్డి, రైతు, రాజోళ

అప్పట్ల వందల ఎకరాలు బీడువడ్డయ్..

కాంగ్రెస్ హయాంలో కరెంటు సక్రమంగా ఇవ్వక వందల ఎకరాలు బీడువడినయ్. పంట పెట్టుబడికన్నా కరెంటు బిల్లులు, మోటర్ రిపేర్ల ఖర్చే ఎక్కువొచ్చేది. నిలకడలేని కరెంటు, లో వోల్టేజ్ కరెంటుతో విసిగి బావులకాడ ఆయిల్ ఇంజన్లు పెట్టుకొని పొలాలకు నీళ్లు పారించుకున్నం. డిజిల్ ఖర్చు, ఇంజన్లు, మోటర్ల ఖర్చులు, వాటి రిపేర్‌కు డబ్బులు పెట్టలేక ఇబ్బందులు పడినం. కరెంటు వచ్చినప్పుడు రైతులంతా ఒకేసారి మోటర్లు వేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. వాటి మరమ్మతులకు రైతులు, గ్రామ పెద్దలు చందాలేసుకొని ట్రాక్టర్ మాట్లాడుకొని తీసుకెళ్తుంటిమి. కరెంటోళ్ల ఖర్చులు కూడా భరించి చేరే ట్రాన్స్‌ఫార్మర్ తెచ్చి ఫిట్ చేయనిక్కె వారం పట్టేది. కొంతమంది సాగు చేయలేక పొలాలు కౌలుకేసి పట్టం బాట పట్టిండ్రు. సగానికి పైగా పొలాలను అమ్ముకున్నరు. తెలంగాణ వచ్చినంక రైతులకు ఆ సమస్యలు తప్పినయ్. పుష్కలంగా ఉచిత కరెంటు, తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా సాగునీరు రావడంతో పొలాలు ధరలు పదింతలు పెరిగినయ్. వ్యవసాయం దండగా అన్నోళ్లే నోళ్లు మూతపడ్డయ్. ఇప్పుడు కాంగ్రెసోళ్లు మూడుగంటల కరెంటు సరిపోతదని కామెంట్ చేస్తున్నరు. వారి పాలనలో పడిన కష్టాలు చాలు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులకు రైతుబంధు, రైతుబీమా అందుకుంటిమి. సాగునీరు, కరెంటుకు ఇబ్బందులు లేవు. అయితే తుమ్మిళ్ల లిఫ్ట్ పూర్తిచేసినట్లుగానే రిజర్వాయర్లు కూడా పూర్తి చేస్తామని శాంతినగర్‌లో జరిగిన సభలో సీఎం మాట ఇవ్వడంతో రైతులు సంతోషంగా ఉన్నరు. దల్లా నాయకత్వంలో విజయమైన అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం.

-మధుసూదన్‌రెడ్డి, పైపాడు, వడ్డేపల్లి మండలం

అంతకంటే సావుడు నయ్యం..

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పిన మూడు గంటల కరెంటిస్తే రైతులంతా ఆత్మహ త్య చేసుకుని సావుడు నయ్యం. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక పదేండ్లలో కరెంటు సమస్య తో రైతులు రోడ్డెక్కిన ఘటనలు లేవు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. విద్యుత్ సరఫరా ఆగిపోయి పంటలకు నీరు అందక ఎండిపోయేవి. నేడు మోటర్లకు నిరంతరం కరెంట్ ఇస్తున్నరు. నేను నాలుగెకరా లల్ల మిరప పంట సాగుచేశ్నా.. మోటర్‌తో నాకు అవసరమైనప్పుడు నీళ్లు పెట్టి పొలాన్ని తడుపుతున్న. దిగుబడి కూడా పెరిగింది. కాంగ్రెస్ నాయకుల గారడీ మాటలు రైతులు నమ్మే పరిస్థితి లేదు.

- మహ్మద్‌దీపహుస్సేన్, ఇటిక్యాలపాడు, ఉండవెల్లి మండలం

కాంగ్రెస్ వస్తే సాగునీళ్లుండవు..

సాగుకు ఇప్పుడున్న సొలతులకంటే మెరుగ్గా ఎవ్వడూ ఇవ్వలేడు. ఎవని తరం కాదు కూడా.. ఇది గ్యారంటీ.. నామాట కాదనేరు రాసి పెట్టుకోరి. వ్యవసాయం మీద కాంగ్రెస్ నాయకుడు రేవంత్ మాటలు ఏమన్న ఒప్పినయా? 10 ఆస్పర్డ్ మోటర్ అంటే వినడమే తప్పా ఎప్పుడు సూడలే. ఏడున్నర ఆస్పర్లే మించే వ్యవసాయంకి. అప్పుడు కాంగ్రెస్ పాలనలో సాగునీరు ఇంతగానం లేదు. కొద్దిమందికి మాత్రమే సొంత బోర్లు ఉండె. మొత్తం ఊరంత కలిపితే 100 మోటర్లు కూడా ఉండకుండె. అయినా కరెంట్ లోడు తట్టుకోలేక ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులు ఎగిరిపోయేవి. ఇప్పుడు చూడు ఒక్క నెట్టెంపాడ్ కాల్వకే గ్యాప్ లేకుండా లైన్‌గ మోటర్లున్నయి. కేసీఆర్ వచ్చినక్కు 24 గంటలు మోటర్లు నడిసినా కరెంట్ లోడ్ సమస్య లేదు. మూడుగంటల కరెంట్‌తోటి డ్రిప్ విధానంల కూడా ఎకరా భూమి తడవదు. డ్రిప్‌కు కూడా రోజుకు 7గంటలపాటు మొక్కకు నీరందించాలి. అయినా సాగుకు సొలతులు ఇవ్వడం కాంగ్రెస్‌తోన కాదు. అంతా ఉత్తి మాటలే, 10హెచ్‌పీ మోటరు అన్న రేవంత్‌రెడ్డి మ్యానిఫెస్టోల మోటరు ఉచితంగ ఇస్తమని ఎందుకు చెప్పలేదు? మూడుగంటల కరెంట్ అన్న మాటల్ని కాంగ్రెస్ నాయకులు కూడా తప్పు పడ్తలేరు. అంటే కాంగ్రెస్ వస్తే రైతుకు కరెంట్ చుక్కలు తప్పవబ్బ. సాలబ్బ, ఎట్ల ఇస్తుండో కారు సారు.. 24 గంటల కరెంట్ ఎట్ల తెస్తుండో మాకైతే ఎరుకలేదు.. కానీ మేమైతే పగలు నీళ్లు పారబెట్టుకుని రాత్రి సుఖంగ పండుకుంటున్నం. కేసీఆర్ సార్ ఇచ్చిన 24 గంటల కరెంట్ సాలు. గతంల ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులు వేయడానికి కరెంటోళ్లు పైసలు ఇస్తే కూడా తొందరగ వచ్చేటోళ్లు కాదు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే నెల్లైనా రిపేర్ చేసేకపోయేది. ఇప్పుడైతే పొద్దున తీసుకపోతే సాయంత్రానికి పొలంలో ఉంటది. అడ్డమైన మాటలు విని అత్యాశకి పోయి ఆగం యాడ అయిదమబ్బ. ఇదే రైతుబంధు, రెండు పంటల నీళ్లు. ఇదే కరెంట్ ఇంతే సాలు. ఇంకెవ్వడొద్దు.. కాంగ్రెస్ వద్దు బీజేపీ వద్దు. బీఆర్ఎస్సే మాకు అండాదండ. కాంగ్రెస్ గెలిస్తే సాగునీళ్లు ఉండవు. రెండు నదుల నీళ్లు మనకు కర్ణాటక నుంచి వస్తుండవి కానీ మనకేమో సాగునీళ్లు పుష్కలంగా ఉండవి. పైన ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరేం చేస్తుంది. ఇప్పుడు అక్కడి వాళ్లు ఇక్కడికి కూలీకి వస్తున్నారు. కాంగ్రెస్ వస్తే పంట కొనదు, నీళ్లివ్వదు, కరెంటివ్వదు.

- శ్రీరాములు రైతు, ధరూర్ మండలం

పదహారెకరాల్లో ఆరెకరాలే సాగు చేసెటోణ్ణి..

పదేండ్ల కింద కాంగ్రెస్ హయాంలో వ్యవసాయం వదిలిపెట్టే పరిస్థితి ఉండె. కరెంట్ ఎప్పుడు వచ్చేదో.. ఎప్పుడో పోయేదో తెల్వకుండె. రాత్రుళ్లు పొలాల కాడికి పోయి కరెంట్ కోసం కండ్లల్ల ఒత్తులేసుకొని చూసెటోళ్లం. మోటర్లు పెట్టనిక్కె పోతే లోడ్ పడి స్టార్ట్ కాకుండె. ఫస్ట్ ఎవరు స్టార్ట్ చేస్తే వాళ్ల సేన్లనే నీళ్లు పారేవి. నాకున్న పదహారెకరాల్లో ఆరెకరాలే సాగు చేసేటోణ్ణి. నాణ్యమైన కరెంటు లేక మోటర్లు కాలిపోయేవి. తెలంగాణ వచ్చినంక కరెంట్ తిప్పలు తప్పినయ్. సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటిస్తున్నడు. ఇప్పుడు 16 ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందుతుంది. ఇప్పుడు పొలాలకు నీళ్లొక్కువై బందుపెడ్తున్నం. పంటలు మంచిగ పండించుకుని బతుకుతున్నం. కేసీఆర్ ప్రభుత్వంల కరెంటు కోతలు లేవు. మూడు గంటల కరెంట్ సాలంటున్న మాటలు వింటుంటే వాళ్లకు రైతులు బాగుపడటం ఇష్టం లేదనిపిస్తుంది. కర్ణాటకలో రైతులకు 24 గంటల కరెంటిస్తమని చెప్పి మోసం చేసిండ్రు. పాపం వాళ్లు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నరు. కాంగ్రెస్‌ను నమ్మొద్దని ఆ రాష్ట్ర రైతులే ఇక్కడికొచ్చి సెప్పున్నరు. తెలంగాణ వస్తే కరెంట్ ఉండదు, కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలని ఏపీ నాయకులన్నరు. ఇప్పుడు ఏపీల కరెంట్ లేక అక్కడి రైతులు ఇబ్బందులు పడ్తున్నరు. కేంద్ర ప్రభుత్వం మోటర్లకు మీటర్లు బిగించాలని చెబితే సీఎం కేసీఆర్ రైతులు నష్టపోతరని బిగించలేదు. మీటర్లు బిగిస్తే పండించిన పంటలు అమ్మి కరెంట్ బిల్లుకే కట్టాల్సి వచ్చేది. 24 గంటల కరెంటిచ్చి మమ్మల్ని ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే అండగా నిలుస్తాం. మళ్లీ సీఎంగా కేసీఆర్ సారే రావాలి.

- మహానందిరెడ్డి, రైతు,
అయిజ, జోగుళాంబ గద్వాల